విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

మాకు న్యాయం చేయండి.. కలెక్టర్‌కి మత్స్యకారులు వినతి

విశాలాంధ్ర - నక్కపల్లి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మండలం లో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా రావడం జరిగింది. ఈ సందర్భంగా దొండవాక నుండి రాజయ్య పేట వెళ్తున్న సందర్భంగా హెటిరో(డ్రగ్స్) మందుల కంపెనీ పైపులైను కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న మహా శాంతియుత ధర్నా వద్ద మత్స్యకారులు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడానికి రోడ్డు పక్కన నిలబడగా కలెక్టర్ వాహనం ఆపి వినతి పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్ కు వివరిస్తూ హెటిరో(డ్రగ్స్) ముందు కంపెనీ వ్యర్థ రసాయన జలాలను పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా శుద్ధి చేయకుండా సముద్రంలోకి వదలడం వలన చేపలు చనిపోయి వేట సాగక వలసలు పోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు,మరలా కొత్త పైపు లైన్ వేస్తే ఉన్న కాడికి గ్రామాలు ఖాళీ చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు, ప్రభుత్వం న్యాయం చేయని కారణంగా జాతీయ హరిత ట్రిబ్యునల్ ను ఆశ్రయించామని, హెటిరో డ్రగ్స్ యాజమాన్యం న్యాయ స్థానాలకు అధికారులకు కూడా తప్పుడు సమాచారం చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు, అలాగే రాజయ్యపేట సర్వే నెంబర్ 291 లో 400 ఎకరాలు ప్రభుత్వ ఉప్పుటేరు ఉందని దీనిని పూడిక తీయించి నీరు నిల్వ ఉండే టట్టు గా చేస్తే వేట లేని సమయంలో ఈ ఉప్పుటేరు లో చేపలు పట్టుకుని జీవనోపాధిని పొందవచ్చు అని కోరారు, అలాగే రాజయ్యపేట సముద్రతీరంలో షిపింగ్ జెట్టి నిర్మించాలని, అలాగే గ్రామం సగం పైగా ఫారెస్ట్ భూములో ఉందని ఇళ్ళు నిర్మించుకోవాలంటే ఇంటి పట్టా (ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్) ఇవ్వడం లేదని దీని కారణంగా పేదలు ఇళ్ళు నిర్మించుకోలేక పోతున్నారని అందువలన అందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయాలు సావధానంగా విన్న కలెక్టర్ తగు చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, నాయకులు పిక్కి కామేశ్వరరావు, పిక్కి సత్తయ్య, గోసల సోమేశ్వరరావు, వాసు పిల్లి నూకరాజు, పిక్కి గంగరాజు, మైలపల్లి మహేష్ బాబు, చేపలు సోమేష్, మైలపల్లి జాన్, వాసు,పిల్లి శివ పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా విద్యాబోధనతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

- 10వ తరగతిలో 570 మార్కులు పైబడి సాధించిన 63 మంది విద్యార్థులు
- జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రణాళిక బద్ధంగా పాఠశాలల్లో విద్యాబోధన చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక విఎమ్ఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో 570 పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చెసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 63 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో జిల్లాను 3వ స్థానంలో ఉంచినందుకు అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళికతో బోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. గత ఏడాది విశాఖ జిల్లా 5వ స్థానంలో నిలవగా, ఈ ఏడాది మూడో స్థానానికి చేరడం అభినందనీయమన్నారు. పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యాభ్యాసం, లక్ష్య సాధనపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రణాళికతో చదవాలన్నారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు మంచి ఫలితాల సాధనలో తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం అన్నారు. నిరుపేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు అభ్యసించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యావ్యవస్థలో తీసుకువచ్చే మార్పులు గొప్ప ఫలితాలు తీసుకువస్తున్నాయన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. పాస్ పర్సెంటేజ్ తక్కువగా ఉన్న పాఠశాలలను గుర్తించి పత్యేక శ్రద్ధ వహించి, ప్రణాళికలు సిద్ధం చెసి, వచ్చే విద్యాసంవత్సరం నాటికి 100 శాతం పాస్ పర్సెంటేజ్ నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. సరైన మౌలిక వసతులు, అనుకూలమైన వాతావరణం కల్పించడం వల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చుటకు 50వేల రూపాయలు కేటాయిస్తామని తెలిపారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని డిఈఓ ను ఆదేశించారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

100 రోజుల ప్రణాళికను అమలు చేశాం : డీఈవో చంద్రకళ జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయడం ద్వారానే ఆశించిన స్థాయిలో ఫలితాలు వచ్చాయన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన అత్యధిక మార్కులు శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ కార్డినేటర్ శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీదేవి, డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వి.మణ రామ్, జిల్లా లేబర్ అధికారి సునీత, డిఎస్ఓ సూర్యప్రకాష్ రావు, ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదుదారులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర - రావికమతం : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఐదుగురు స్పందన ఫిర్యాదుదారులకు తహసిల్దార్ కార్యాలయంలో కౌన్సిలింగ్ చేశారు. శుక్రవారం స్పందన ఫిర్యాదు దారులు కార్యాలయానికి హాజరుకావాలని సమాచారం ఇచ్చారు. దీంతో ఐదుగురు ఫిర్యాదులు హాజరయ్యారు వీరిలో ముగ్గురు ఉమ్మడి కుటుంబ వివాదం కాగా మిగిలిన ఇరువురు భూ ఆక్రమణ కు సంబంధించిన వివాదాలు. కార్యాలయం వచ్చిన వీరికి తహసిల్దార్ ఉమామహేశ్వరరావు ఎండిఓ వెంకన్న బాబు సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు తదితర అధికారులు హిత బోధ చేశారు అవసరమైన సలహా సూచనలు ఇచ్చారు. ఈ కౌన్సిలింగ్ పై ఫిర్యాదు దారులు మిశ్రమ స్పందన వ్యక్తం చేశారు.

ఏయూను సందర్శించిన వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ను శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సందర్శించారు. ఆయనకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.టి.డి.ప్రసాదరెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి ముందుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద వున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత అయిన వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యాలయం లొ జరుగుతున్న పనులను విసి ప్రసాదరెడ్డి స్వయంగా వైవి సుబ్బారెడ్డి కి వివరించి నూతనంగా నిర్మించిన భవనాలను స్వయంగా చూపించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేసారు. వర్సిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నిరంకుశత్వానికి పరాకాష్ట జీఓ 1

సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : రోడ్ షోలు, బహిరంగ సభలు, ప్రదర్శనలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబరు 1 ని హైకోర్టు కొట్టివేయడం పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ జీఓపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేదిగా ఈ జీఓ ఉందంటూ హైకోర్టు వ్యాఖ్యానించిందని అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే ఈ జీవో ఇచ్చారని విమర్శించారు. పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెం.1 జారీ చేశారని హైకోర్టు చెప్పడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర పాలకులు ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగనన్న సేవ ట్రస్ట్ ప్రతినిధి నిర్మల

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు జన్మదిన వేడుకలలో భాగంగా జగనన్న సేవ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ కే .నిర్మల ఎస్టి కమిషన్ చైర్మన్ రవి బాబుకు బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవ ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30న సోమాలమ్మ జాతర

విశాలాంధ్ర - అడ్డతీగల : అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండల కేంద్రములో వేంచేసి ఉన్న గ్రామ దేవత సోమాలమ్మ అమ్మవారి జాతర మహోత్సములు ఈనెల 30న జరుపనున్నట్లు ఆలయ కమటీ సభ్యులు తెలిపారు 29న అమ్మవారి ఉయ్యాల ఉత్సవం ఊరేగింపు ఉంటాయని 30మంగళవారం అమ్మవారి జాతర గరగలు కోలాటం కొమ్ము నృత్యాలు బాణ సంచా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు

అసైన్డ్ భూముల సర్వే ప్రారంభం

విశాలాంధ్ర - కూనవరం : గత 40 ఏళ్లగా సాగులో ఉన్న గిరిజనుల అసైన్మెంట్ భూములకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చే ప్రక్రియలో భాగంగా శుక్రవారం మండల రెవెన్యూ అధికారులు సర్వే ప్రారంభించారు. చూచిరేవలగూడెం జగ్గవరం పంచాయతీల పరిధిలోని అసైన్మెంట్ భూముల సర్వే ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల రైతులుహర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల నాటి గిరిజనుల కల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంకల్పంతో నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చూచేరేవలగూడెం సర్పంచ్ తెల్లనిరోష జగ్గవరం సర్పంచ్ కారం పార్వతి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు రెవెన్యూ సిబ్బంది గిరిజన రైతులు వైసిపి జేసిఎస్ కన్వీనర్ ఆవుల మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 రద్దు హర్షణీయం

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షఫీ ఉల్లా

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోను హైకోర్టు రద్దు చేయడం ప్రతిపక్షాలు విజయమని, జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా అన్నారు. పెందుర్తిలో మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాలను అణగదొక్కడమే లక్ష్యంగా జగన్ సర్కార్ జీవో నెంబర్ 1 తీసుకొచ్చిందని, ఆ జీవోను సవాల్ చేస్తూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు ధర్మాసనం జీఓను కొట్టేసిందని పేర్కొన్నారు. ప్రజల హక్కులను ఏ ప్రభుత్వం నియంత్రించలేదని హైకోర్టు తీర్పుతో మరోసారి రుజువైందని షఫీ వెల్లడించారు. జగన్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగించాలని హితవు పలికారు.

కర పత్రాలు, స్టిక్కర్లు పంపిణీ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండల కేంద్రం రేఖపల్లి గ్రామంలో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటా ధర్మ ప్రచారంలో భాగంగా. గ్రామ మహిళా కన్వీనర్ ముత్యాల గాయత్రి సా కన్వీనర్ భారతి అప్పల నరసమ్మ 20 మంది సభ్యులు నాలుగు బృందాలుగా సుమారు 6 ఇండ్లు తిరిగి కరపత్రాలు స్టిక్కర్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ చింతూరు సబ్ డివిజన్ విఆర్ పురం మండలం ప్రచారక ఎం శ్రీరామ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గురు న్యూరో కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని సత్యవరం గ్రామంలో తుని గురు న్యూరో కేర్ జనరల్ అండ్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెదడు, వెన్నుపూస, కండరాలు, నరాలు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు న్యూరో కేర్ జనరల్ న్యూరో హాస్పిటల్ వైద్యులు గురు ప్రసాద్ యల్లంశెట్టి, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ జి. సుధీర్, సర్పంచ్ సఖిలేటి రాము, హాస్పిటల్ పి ఆర్ ఓ దొరబాబు, అమ్మాజీ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజానికి సహాయం చేయగలిగితే..

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ స్థానిక ఎన్.ఎస్.టి.ఎల్ లో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా ఇండియన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిఫ్రిజిరేటింగ్ ఎయిర్ కండిషనింగ్ విశాఖపట్నం సెంటర్‌లో జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం సెంటర్‌లోని ఐఈఐ చైర్మన్ పీవీఎస్ గణేష్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు చేసిన కృషికి గుర్తింపుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. 1998లో ప్రసిద్ధ పోఖ్రాన్ పేలుడు ప్రయోగంతో పాటుగా భారతదేశం త్రిశూల్ క్షిపణి యొక్క మొదటి విజయవంతమైన పరీక్ష మరియు భారతదేశం యొక్క ఎయిర్‌క్రాఫ్ట్ హంసా-3 యొక్క విజయవంతమైన పరీక్షా విమానం వంటి ఇతర సాంకేతిక విజయాలను కూడా పొందిందని, ఆయన పేర్కొన్నారు. మెరుగైన సమాజానికి సహాయం చేయగలిగితే ఏదైనా సాంకేతిక అభివృద్ధి చాలా ఎక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని మరియు హెూమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి మన దేశంలో అత్యుత్తమ ఉదాహరణలలో ఒకటి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం సెంటర్‌లోని గౌరవ కార్యదర్శి ఆర్. నాగేశ్వరరావు, విశాఖపట్నం చాప్టర్ కార్యదర్శి డి రవీంద్రనాథ్, విశాఖపట్నం గత చైర్మన్లు డాక్టర్ డి. వెంకట రమణ మరియు శ్రీ బింధు మోహన్ యొక్క పలువురు కార్పొరేట్ సభ్యులు పాల్గొన్నారు.

జీవో నెంబరు 1 రద్దుపై మాజీమంత్రి శ్రావణ్ కుమార్ హర్షం

విశాలాంధ్ర - అనంతగిరి : జీవో నెంబర్ ఒకటిని హైకోర్టు రద్దు చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టువంటి విషయమని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు శివలింగపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండ వైఖరి ప్రదర్శిస్తుంటే కోర్టులు న్యాయానికి మద్దతిచ్చి వాటికి అడ్డుకట్ట వేస్తున్నాయని ఇది ప్రజలంతా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు ప్రజల ప్రాథమిక హక్కులను హరించే విధంగా జీవో నెంబర్ ఒకటిని ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ఈ జీవో తో ప్రతిపక్షాలు ప్రజల గొంతును నొక్కేందుకు ప్రభుత్వం చూసిందని కోర్టు తీర్పుతో ప్రభుత్వానికి ఊహించని ఎదురు దెబ్బ తగిలిందని అన్నారు కోర్టు తీర్పుతో ఆయా పార్టీలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయమని ప్రజలంతా అంటున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బుజ్జిబాబు అరకు మండల శాఖ అధ్యక్షుడు బాబురావు కార్యదర్శి ఆనంద్ దయానిధి లక్ష్మణ్ నరేంద్ర కొండమ్మ జోగులు తదితరులు పాల్గొన్నారు

వెల్లంకి గ్రామంలో అండర్ పాత్ వే పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆనందపురం : వెల్లంకి గ్రామంలో జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన అండర్ పాత్ వే నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేశారు చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న అండర్ పాత్ వేను ఉపయోగంలోకి తీసుకురావడానికి గ్రామంలోని వైయస్సార్సీపి నాయకుల చొరవతో ఈరోజు ఆనందపురం ఎంపీపీ శారదా ప్రియాంక జడ్పిటిసి సభ్యులు కోరాడ వెంకటరావు వైయస్సార్సీపి ఆనందపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు ఇతర నాయకులు అండర్ పాత్ వే పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ ఈ అండర్ పార్ట్ వే నిర్మాణ పనుల నిమిత్తం ప్రస్తుతం మండల పరిషత్ గ్రాంట్ నుంచి 10 లక్షల రూపాయలను మంజూరు చేయడమైనదని ఇంకా సదరు పని పూర్తి కావడానికి అవసరమైన గ్రాంటును మండల పరిషత్ నిధుల ద్వారా విడుదల చేసి, పని పూర్తయ్యేంతవరకు పూర్తి నిర్మాణ బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కోరాడ వెంకట్రావు, ఆనందపురం వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ బొట్ట రామకృష్ణ ధనలక్ష్మి, వెల్లంకి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైయస్ఆర్సీపీ నాయకులు కాకర వెంకటరమణ, విన్నింటి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కే.చంద్రమౌళి, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, వైయస్సార్సీపి నాయకులు పడాల రాము, తోనంగి అప్పారావు రెడ్డి, ఎక్స్ వీఆర్వో దామోదర్ రావు, కుర్రాయి సూరిబాబు, రిటైర్డ్ టీచర్ గోలి రాంబాబు, భావన రమణ, గోలి సతీష్ ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అరకులోయ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభ రవిబాబు జన్మదిన వేడుకలు అభిమానుల నడుమ అటహాసంగా అరకులోయ మండలం కొత్తబల్లుగూడా పంచాయితీ గద్యగుడలో గల 'రవి కిరణం' ఫామ్ హౌస్‌లో వైయస్సార్సీపి శ్రేణులు, కార్యకర్తల నడుమ జన్మదిన వేడుకలు శుక్రవారం జరుపుకున్నారు. రవిబాబు జన్మదిన వేడుకల్లో పలురు పార్టీ శ్రేణులు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ను విభజించి మొట్ట మొదటి సారిగా ఎస్టి కమిషన్‌ను ఏర్పాటు చేసి రాజకీయ చరిత్రలో గుర్తు ఉండిపోయేలా ఎస్టి లకు న్యాయం జరగాలని ఏర్పాటు చేశారని వారు అన్నారు. రాజకీయ అనుభవం ఏజెన్సీ ప్రాంతాల్లో తమకున్న పట్టును గుర్తించి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ కుంభ రవి బాబుకు నియమించారన్నారు. చట్టంపై, రాజ్యాంగం న్యాయ వ్యవస్థ మీద పట్టు,అనుభవం కలిన కుంభ.రవిబాబును గుర్తించి నియమించడం అందుకు అనుగుణంగా ఎస్టీ కులాలకు ప్రభుత్వపరంగా అందుతున్న అనేక సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు అధికారుల నుండి నివేదికలు తెప్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి నివేదిక పంపిస్తూ గిరిజన జాతికి ప్రజానికానికి మేలు చేసిన గొప్ప నాయకుడని రవిబాబు అని పలువురు వక్తలు జన్మదిన వేడుకల సభలో కొనియాడారు. జన్మదిన వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి చిన్నారావు,సీనియర్ వైసిపి నాయకుడు మాజీ ఎంపీటీసీ సమర్ధి భాస్కరరావు,మాజీ సర్పంచ్ హెచ్.పీ అప్పలరాజు, బూర్జ.సుందర్ రావు గుడివాడ ప్రకాష్, పల్టా సింగ్ విజయ్ కుమార్, కమిడి అశోక్,ఎంపీటీసీ దురియా ఆనంద్ కుమార్, పాత్రికేయులు దుర్యా. ప్రశాంత్ కుమార్, బి.కొండ,హెచ్ బి రామ నాయుడు సుమారు 500 మంది కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలి : సీఐటీయూ

విశాలాంధ్ర - రాంబిల్లి : అచ్యుతాపురం సెజ్‌లో గల స్పెన్సు లెస్ ఫార్మా టెక్ పరిశ్రమలో లిఫ్ట్ రోప్ తెగి ముగ్గురు కార్మికులు తీవ్ర గాయాలు పాలయ్యారు. వీరిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, జి దేముడు నాయుడు, అప్పలరాజులు శుక్రవారంనాడు వారిని గాజువాక లో గల ఆర్కే హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించడం జరిగింది . ఈ ప్రమాదంలో చికిత్స పొందుతున్న పలాస ప్రాంతానికి చెందిన కె.శివ కెమిస్ట్రీ కుడికాలు విరిగిపోయింది. సి.హెచ్ గంగరాజు రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ ఎడమ చేయి చూపుడు వేలు పూర్తిగా తొలగించడంతో పాటుగా తలకు 15 కుట్లు పడ్డాయి. సూరకాసుల నారాయణరావు ఫిట్టర్ యలమంచిలి మండలం పులపర్తి గ్రామానికి చెందిన కార్మికుడికి వెన్నుపూస, కాలి గుత్తి వద్ద విరిగింది వీరికి మెరుగైన వైద్య సేవలు యాజమాన్యం అందించి కోలుకునేంతవరకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసి నష్టపరిహారం ఇచ్చి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రత ప్రమాణాలు పాటించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో - అల్లూరి జిల్లా : ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ ముందిరంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవలతో కలిసి 65 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పరిష్కరించలేదని రెండ సారి స్పందనకు రాకుండా అధికారులు అర్జీదారుల ఇళ్లకు వెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పి. అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిడి, ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. వి. ఆర్. ఎం. రాజు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి. హెచ్. ఓ. ఎన్. అశోక్, ఐటిడి ఏ పరిపాలనాధికారి హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా కృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్ ,పాడేరు తాహశీల్దార్ వి. వి. త్రినాధరావు నాయుడు, హుకుంపేట తాహశీల్దార్ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

ఏఎంసీ చైర్ పర్సన్ రాజులమ్మ, కృష్ణదేవిపేట రేంజ్ అధికారి వెంకటరావు

విశాలాంధ్ర - కొయ్యూరు : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, దానిని మన జీవన విధానంలో ఒక భాగంగా అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చింతపల్లి ఏఎంసీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ, కృష్ణదేవిపేట అటవీ రేంజ్ అధికారి వెంకట్రావు పేర్కొన్నారు. మండలంలోని నల్లగొండ పంచాయతీ గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ జీవన విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్పర్సన్ రాజులమ్మ, కృష్ణదేవిపేట రేంజ్ అధికారి వెంకటరావు హాజరై పర్యావరణ పరిరక్షణ జీవన విధానంపై పంచాయతీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక కాలం నుండి వన సంరక్షణ పర్యావరణ పరిరక్షణను మన పూర్వీకులు దైవంగా భావించేవారన్నారు. వృక్ష సంపద ద్వారా పర్యావరణ పరిరక్షణ ద్వారా మానవాళికి మంచి ఆరోగ్యం సమకూరుతుందన్నారు. మానవాళికి మేలు చేకూర్చే పవిత్రమైన వృక్ష సంపదను నాశనం చేస్తూ మన ఆరోగ్యాలను మనమే చేజేతులారా పాడుచేసుకుంటున్నామని పేర్కొన్నారు. మన పూర్వీకులు ఒక చెట్టు నరకాల్సి వస్తే ఐదు మొక్కలను నాటేవారిని, పశు సంపద వృక్ష సంపద మానవాళి జీవన శైలిలో ఒక భాగంగా ఉండేవని గుర్తు చేశారు. నేడు అడవులను నరికి వేయడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతూ ప్రాణికోటి కాలుష్యకోరల్లో చిక్కుకొని అనారోగ్యాల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. మనకున్న వృక్షవన, అటవీ సంపదలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి అటవీ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి నా రోజువారి జీవనశైలిలో సాధ్యమైనంతవరకు మార్పులు చేస్తానని, పర్యావరణ ప్రాముఖ్యతను గురించి నా స్నేహితులు కుటుంబ సభ్యులకు ఇతరులకు నిరంతరము గుర్తు చేస్తానని, ప్రజలు భూమిపై పర్యావరణ సానుకూలత ఎలా ప్రభావితం చేస్తుందనే విషయమై నేను ఉదాహరణగా పని చేస్తానంటూ అటవీ సిబ్బంది ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజేష్, సెక్షన్ అధికారి లక్ష్మణ్ స్థానిక అటవీ సిబ్బంది పంచాయతీ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

చత్తీస్‌ఘడ్‌లో ఎదురు కాల్పులు... మావోయిస్టు మృతి

విశాలాంధ్ర - చింతూరు : చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కేరళ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సిరిసిట్టి అటవి ప్రాంతంలో శుక్రవారం ఉదయం పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. జిల్లా ఎస్పీ సునీల్ శర్మ కదనం ప్రకారం సిరిసిట్టి అటవి ప్రాంతంలో ఉన్నారని పక్క సమాచారంతో డిఆర్జి , సిఆర్పిఎఫ్ బలగాలు కుమ్మింగ్ నిర్వహించాయనీ పోలీసులను చూసి మావోయిస్టులు, కాల్పులు ప్రారంభించారని పోలీసులు ఎదురు కాల్పులు జరపడంతో ఒక మావోయిస్టు మృతి చెందాడని తెలిపారు. మరి కొంతమంది మావోయిస్టులకు గాయాలు తగిలి ఉండవచ్చని తెలిపారు. సుమారు ఒక అర్థగంట కాల్పులు జరిపిన అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించగా ఒక మావోయిస్టు మృతదేహం, ఒక నాటు తుపాకీ, ఎలక్ట్రికల్ వైరు, తదితర సామాగ్రి లభ్యమైందని వాటిని స్వాధీనం చేసుకున్నా మన్నారు. మృతుడునీ గుర్తించలేదని తెలిపారు. ఈ సంఘటన అనంతరం అన్ని పోలీస్ స్టేషన్ల ను అప్రమత్తం చేసి, అడవుల్లో జల్లెడ పడుతున్నట్లు పేర్కొన్నారు.

జీవో నెంబర్ 1 పై హైకోర్టు తీర్పు హర్షణీయం : ఎం.డి నజీర్



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశంగా జారీ చేసిన జిఓ నెం 1 కొట్టి వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలుగు దేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియా తో నజీర్ మాట్లాడుతూ రోడ్ షోలు, బహిరంగ సభలు, ప్రదర్శనలు, నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెం 1 రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ లు హైకోర్టు కొట్టి వేసి ప్రజాస్వామ్య విలువలు కాపాడిందని కొనియాడారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా జిఓ రూపొందించారని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెం.1 జారీ చేశారని హైకోర్టు వ్యాఖ్యనించడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని నజీర్ కోరారు.

మొక్కల పెంపకంతోనే ప్రాణికోటికి మేలు : ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి : అటవీ సంపదను పరిరక్షించుకుంటేనే స్వచ్ఛమైన ప్రాణవా యువుతో పాటు సకాలంలో వర్షాలు, కాలానుగుణంగా ఫలాలు, చల్లని వాతావరణం, పక్షుల కిలకిల రావాలతో సమాజం సర్వతో ముఖాభివృద్ధిగా ఉంటుం దని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. వరాహ కంపెనీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టు ద్వారా గిరిజన రైతాంగానికి లబ్ధి చేకూరే విధంగా ఆ ప్రాజెక్టు మేనేజర్ ఎం ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కల పెంపకం ప్రాణికోటికి జీవనాధారం అన్నారు. అడవులు పుష్కలంగా ఉంటే ప్రాణికోటికి స్వచ్ఛమైన ప్రాణవాయువు (ఆక్సిజన్) అందుతుందన్నారు. వాతావరణ సమతుల్యత వృక్ష సంపదతోనే సాధ్యమన్నారు. కాలానుగుణంగా వర్షాలు కురవాలన్నా, పంటలు పుష్కలంగా పండాలన్నా సకాలంలో వర్షాలు అవసరం అన్నారు. అడవులు అంతరించిపోవడం వలననే సకాలంలో వర్షాలు కురవడంలేదని ఎండలు ఎక్కువగా ప్రతాపం చూపుతున్నాయని అన్నారు. వరాహ కంపెనీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టు మేనేజర్ ఎం ఎస్ ఎన్ మూర్తి నేతృత్వంలో మొక్కలు పెంపకాన్ని చేపట్టే విధంగా రైతాంగానికి అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా చేయాలని, తద్వారా మొక్కలను పెంచడమే గాక, ప్రాణికోటిని పరిరక్షించుకోవచ్చని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గిరి రైతులకు ఆమె మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో లాలం సీతయ్య, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

స్పందన ద్వారా సమస్యలను పరిష్కరించుకోండి

విశాలాంధ్ర - పెందుర్తి : స్పందన కార్యక్రమం ద్వారా అపరిష్కృత సమస్యలన్నింటినీ పరిష్కరించవచ్చునని ఆర్డిఓ హుస్సేన్ స్పష్టం చేశారు. పెందుర్తి తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆయన స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి ఆయా సమస్యలు పరిష్కారానికి సంభందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారంలో ఒకరోజు మండల కేంద్రాల్లో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సహా అన్ని రకాల సమస్యలకు ఈ కార్యక్రమంలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తాసిల్దార్ ఆనంద్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో కార్యక్రమంలో పాల్గొన్నారు.

మన్య ప్రాంతంలో పోలీసుల ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో ఈ మధ్య కాలంలో చోటు చేసుకుంటున్న వివిధ అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణా తదితర వాటి నేపథ్యంలో మన్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది ఇందులో భాగంగా స్థానిక అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు సిఐ రమేష్ ఆధ్వర్యంలో లోతుగడ్డ జంక్షన్ వద్ద ఎస్సై రమణ, అదేవిధంగా చింతపల్లిలో ఏ ఎస్సై సూర్యనారాయణ, ధర్మన్న లు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వ హించారు. లైసెన్స్ లేని ద్విచక్ర వాహ నాలతో పాటు, వేగంగా వాహనాలు నడుపుతున్న వాహన చోదకులను నిలిపి తనిఖీలు నిర్వహించడంతో పాటు వాహనాలకు సంబం ధించిన లైసెన్సు సీ బుక్కులను పరిశీలించారు. ఈ క్రమంలో పలువురుపై కేసులు నమోదు చేశారు.

సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని అందించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాక వరపాలెం మండలం సీతన్న అగ్రహారం గ్రామంలో గురు వారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో జరిగిన జనం కోసం జనసేన కార్యక్రమంలో గ్రామస్థులు మంచినీటి సమస్య గురించి తెలియజేయడంతో స్పందించి స్థానిక జనసేన నాయకులు సొంత నిధులు వెచ్చించి శుక్రవారం మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమణ రాజు, నానాజీ, మంగరాజు, కొండలరావు, పోతు రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి వ్యవసాయ మండలి సమావేశం

విశాలాంధ్ర - జీకేవీధి : జికేవీధి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయసలహా మండలి సమావేశం ఎంపిపి బోయిన కుమరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ సలహా మండలి నూతన చైర్మన్‌గా మచ్చల మత్స్యరాజును నియమించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నూతనంగా చైర్మన్‌గా నియమితులైన మత్స్యరాజుకు అభినందనలు తెలిపారు.

శాఖా గ్రంధాలయం వద్ద వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగాల ఈ రోజు (12-5-2023)ది న. గ్రంధాలయమునకు నూతనముగా సరఫరా కాబడిన పుస్తకాలు తో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శన ను 30 బాలలు, సచివాలయం వాలంటీర్లుమరియు మాజీ ఏఎంసీ మెంబర్ కొట్యాడ రెడ్డిబాబు సందర్శించారు. పిల్లల ను ఉద్దేశించి మాట్లడుతూ గ్రంధాలయం లో బాల సాహిత్యం, జనరల్ నాలెడ్జ్, భాష లకు సంబంధించి న పుస్తకాలు నీతి కథలు విజ్ఞాన దాయక పుస్తకాలు ను చదివి గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే. రమణమ్మ ,టి. ఆదిలక్ష్మి (మేజిక్ బస్సు ఆర్గనైజషన్ యూత్ మెంటర్) విద్యార్థులు తో వివిధ రకముల ఆటలు ఆడించి పాటల రూపం లో ఆరోగ్యసూత్రాలు - ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. గ్రంధాలయాధికారి బివిఎస్ అప్పారావు బాలలకు కథలు చదివి వినిపించి వారి చే పుస్తక పఠనం చేయించారు .

నాణ్యత లేని రహదార్లుతో ప్రజలకు కష్టాలు

విశాలాంధ్ర - హుకుంపేట : నాణ్యతలు లేకుండా రోడ్లు నిర్మించి గిరిజనుల ను మోసంచేస్తున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలో మజ్జివల స గ్రామం నుంచి బూర్జ వరకు వెళ్లే మార్గంలో గత 6నెలల క్రితం నిర్మిం చిన తారురోడ్డు పెచ్చులుడిపోతుం దని,వర్షపు నీటికి కోతకు గురి అవు తుందని తెలిపారు. నాణ్యతలు పా టించకుండా అధికారులు పర్యవే క్షనలు లేకుండా నిర్మించిన రోడ్లు ప్రస్తుతం మరమ్మతులకు గురైయ్యా యని తెలిపారు. రానున్న వర్షకాలం లో ఇలాంటి రోడ్లు పరిస్థితి ఏమిటో గిరిజనులు తెలుసుకోవాలని కోరా రు అధికారం అడ్డగా పెట్టుకొని అక్ర మాలు చేస్తూ నాణ్యత లేని రోడ్లు నిర్మాణాలకు ప్రభుత్వం కారణం అవుతుందని ప్రజలు గుర్తించి మేలుకోవాలని ఆయన కోరారు. మండలంలో ప్రధాన మారుమూల పంచాయతీలకు రహదర్లు నిర్మించే పక్క నాణ్యతలు పాటించాలని లేని పక్ష్యంలో మూడు నాళ్ల ముచ్చటగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచు పరశురామ్ పాల్గొన్నారు.

గంజాయి సాగు వద్దు.. అంతర పంటలే ముద్దు!

విశాలాంధ్ర -పెదబయలు : శుక్రవారం పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అధ్వారంలో కిముడుపల్లి పంచాయితీలో సచివాలయ కేంద్రంలో స్థానిక తాసిల్దార్, భాస్కర రావు ఎస్సై పులి మనోజ్ కుమార్ పెదబయలు గ్రామపంచాయతీ రైతులతో మాట్లాడుతూ గంజాయి సాగు చెయ్యవద్దని చట్ట వ్యతిరేక పంటలు గంజాయి సాగు చేస్తే చట్టానికి శిక్షకు అర్హులవుతారని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వాటిని ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు వర్షం పడుతుండడంతో,గంజాయి వంటి విత్తనాలు నాటడం వంటివి చేస్తారని ఉద్దేశంతో గంజాయి సాగు చేయకూడదని, ముందస్తుగా గ్రామాల్లో ఉన్న రైతులకు బైండోవర్ కేసులు నమోదవు తాయని సూచించారు,మత్తు పదార్థం అయినటువంటి పంటలకు దూరంగా ఉండాలని,అంతర పంటలు పసుపు అల్లం వంటివి గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉంటాయని,వీటినే రైతులు పండించాలని సూచించారు, ముఖ్యంగా యువతకు మంచి భవిష్యత్తు ఉందని వివరిస్తూ ప్రభుత్వం ద్వారా వచ్చే ఉపాధి నీ వినియోగించుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు,ఏమైనా అంతర పంటలు ప్రజలకు కావాల్సి ఉంటే ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామని,తెలియపరచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందంస్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి విద్యా విహార్ స్కూల్ టెన్త్ ఫలితాల్లో శత శాతం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సీబీఎస్ఈ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో (ఆల్ ఇండియా సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్)లో మళ్లీ 100 శాతం శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు విజయం సాధించారని స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి అయ్యగారి కౌసల్య ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని ఎంవిపి కాలనీలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు 2022-23 (ఆల్ ఇండియా సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్) ఫలితాలలో ఈ సంవత్సరం కూడా సీబీఎస్ ఈ పదో తరగతి పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. పదో తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 195 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని,100 శాతం విజయం సాధించారన్నారు. 195 మందిలో 135 మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లో అంటే 75% కంటే ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు,46 మంది విద్యార్థులు 90% - 100% మధ్య మార్కులు సాధించారు. 59 మంది విద్యార్థులు 80% - 90% మధ్య మార్కులు సాధించారు. 60 మంది విద్యార్థులు 70% - 80% మధ్య మార్కులు సాధించారు. 25 మంది విద్యార్థులు 60% - 70% మధ్య మార్కులు సాధించారు. మాస్టర్ సత్య శృతిష్ 98 శాతం మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 23 మంది, గణితంలో ఒక విద్యార్థి 100 శాతం మార్కులు సాధించారు. పాఠశాల కన్వీనర్, శ్రీ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ సభ్యులు ఎస్ జీ చలం, శ్రీ సత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ.కౌసల్య, పాలక మండలి సభ్యులు, విద్యార్థులు, సిబ్బంది విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు

శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ సముదాయ 23వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు అరుణ కుమారి ఆహ్వానం మేరకు జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి విశేష అభిషేక పూజలు చేశారు. అనంతరం సాయిబాబా పల్లకి ఊరేగింపు సేవలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కంప్యూటర్ సైన్స్ లో 92 శాతం మార్కులు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ నాయకులు గంపల చినరాజు కుమార్తె భారతి కంప్యూటర్ సైన్స్ లో 92 శాతం మార్కులు సాధించడంతో స్థానిక టిడిపి నాయకులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా విలియం కేరి, చింతకాయల రాంబాబు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, గిరిధర్, గంపల చినరాజు, చిరుకూరి ప్రేరాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, వేములపూడి అప్పారావు, సూరిబాబు పాల్గొన్నారు.

జీఓ నెం.1 పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి దెబ్బ

విశాలాంధ్ర - పెదగంట్యాద : రోడ్డు షోలు, బహిరంగ సభలను కట్టడి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం 1ను ఏ పి హైకోర్టు కీలక ఆదేశాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి గొడ్డలి పెట్టు లాంటిదని సీపీఐ నాయకులు యేల్లేటి శ్రీనివాస్, జి. ఆనంద్ అభిప్రాయపడ్డారు. జీవో నెంబర్ 1 ను సవాల్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఏ పి హైకోర్టు లో పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే . ఈ పిల్ పై విచారణ జరిపిన హైకోర్టు జీవో నెంబర్ 1 ను కొట్టి వేస్తూ తీర్పు ను ఇవ్వడం అభినందనీయం అని సీపీఐ నేతలు కసిరెడ్డి సత్యనారాయణ, అప్పారి విష్ణుమూర్తి అన్నారు. ఈ జీవో ప్రజల ప్రాథమిక హక్కులను భంగం కలిగించే విధంగా ఉందని అన్నారు.

అమెజాన్ ఫ్యాషన్ మదర్స్ డే గిఫ్ట్ గైడ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మదర్స్ డే సందర్భంగా అమెజాన్ ప్రత్యేకమైన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది. అమెజాన్ బ్యూటీ అండ్ ఫ్యాషన్ రీబాక్, అమెజాన్ ఫ్యాషన్ మరియు అబ్సోలెట్ వంటి బ్రాండ్‌ల నుండి చివరి నిమిషంలో గిఫ్ట్ గైడ్ ఇక్కడ ఉంది ఎంపిక చేసిన ఫిట్‌నెస్, ఫ్యాషన్ మరియు లైఫ్ స్టైల్ ఎసెన్షియల్‌లను కలిగి ఉంది ఇది ఈ రోజును ఆమెకు మరింత గుర్తుండిపోయేలా చేసే బహుమతిని ఎంచుకోవడంలో మీకు సహాయపడుతుందనీ అమెజాన్ ప్రతినిధి వెల్లడించారు. రీబుక్‌జి రీబాక్ నుండి ఈ అద్భుతమైన షూలను బహుమతిగా ఇవ్వడం ద్వారా, వేడికి చేసుకోవచ్చన్నారు. జిగ్ డైనమికా 4, దాని వినూత్న డిజైన్‌తో, జిమ్ నుండి వీధికి సజావుగా మారే మరియు షూల అంతటా గతిశక్తి ప్రవాహాన్ని ప్రోత్సహించే అత్యంత క్రియాత్మకమైన షూ. అని, ఉత్తేజకరమైన కలర్‌వేస్‌లో అందుబాటులో ఉంటుంది, జిగ్ ఎలాంటి రూపాన్ని అయినా మెరుగుపరుస్తుంది మరియు మీ ప్రియమైన వ్యక్తి యొక్క గో-టు స్నీకర్‌లుగా మారుతుందనీ చెప్పారు.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్

విశాలాంధ్ర - పద్మనాభం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గంభీరం గ్రామములో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా: జగదీశ్వరరావు తనిఖీ చేయటం జరిగినది. ఈ సందర్భముగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎన్‌సిడి సర్వే 100% పూర్తి చేయాలి అని సర్వే లో బీపీ సుగర్ వంటి పరీక్షలు చేసి గుర్తించాలి అని. ఫీవర్ సర్వే ద్వారా జ్వరం కేసులను గుర్తించాలి అని సూచనలు చేసారు. ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ ఆయి డిశ్చార్జ్ అయిన కేసులను తప్పకుండా ఫాలోఅప్ చేయాలి అని గర్భిణీలను 12 వారాలు లోపు రిజిస్ట్రేషన్ చేసి రక్త పరీక్షలు చేసి రక్త హీనత మరియు ఇతర హైరిస్క్ లను గుర్తించి మాతృ. శిశు మరణాలు తగ్గించాలి అని సూచించారు. తర్వాత గంబీరము గ్రామము లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం లో పాల్గొనే లార్వా పెరగకుండా తీసుకోవలసిన జాగ్రతలు సిబ్బందికి వివరించి డెంగ్యూ. మలేరియా వ్యాదులు వ్యాప్తి చెందకుండా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రామి రెడ్డి. శశిబుసన్. హెల్త్ సూపర్వైజర్ ఐ.గోవిందరావు.సి హెచ్ ఓ గౌతామీ, ఎ ఎన్ యమ్ గాంగా భవానీ. మోహన్ పాల్గోన్నారు.

మద్యం షాపులు బంద్

విశాలాంధ్ర - హుకుంపేట : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మద్యం షాప్ బంద్ చేయనున్నారు. మన్యం ప్రజల ఆరాధ్య దైవం మైన శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర సందర్భంగా హుకుంపేట మండల కేంద్రంలో మద్యం షాపును మూ సివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసి ఉన్నారు. పాడేరు మోదకొం డమ్మ జాతర మే 14 నుంచి మే 16 వరకు జరగడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ముందస్తు చర్య లు భాగంగా నే మండల కేంద్రంలో ఉన్న మద్యం షాపును మూస్తున్నట్టు సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని ఆయన కోరారు.

అదుపుతప్పి బ్రిడ్జి కింద దూసుకుపోయిన కారు

విశాలాంధ్ర - పెదబయలు : కారు అదుపుతప్పి బ్రిడ్జ్ కింద దూసుకుపోయిన ఘటన గురువారం రాత్రి చోటు చేసు కుంది. స్థానిక ఎస్సై పులి. మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం ఒనకఢిల్లీ కు చెందిన ap 39 cg 2929 నెంబరు గల కారు కొత్తపుట్టు బ్రిడ్జి వద్ద రాత్రి 9 గంటల సమయంలో అదుపుతప్పి బ్రిడ్జి కింద గడ్డ లోపలకు దూసుకుపోయి మునిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటన వద్ద పోలీసులు తక్షణమే చేరుకుని వివరాలు సేకరించారు అయితే పాడేరులో జరిగిన వివాహ శుభకార్యానికి హాజరయ్యి ఒనకఢిల్లీ తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన జరిగినట్టు తెలిపారు కారులో డ్రైవర్ శ్రీనివాస్ మాత్రమే ఉండడంతో ఆయన సురక్షితంగా బయటపడ్డారు. జెసిబి సహాయంతో కారుని వెలికి తీయడం జరిగిందని ఎస్సై అన్నారు.

కుళాయి మరమ్మత్తు .. తాగునీటికే కసరత్తు

విశాలాంధ్ర - వి.మాడుగుల : మండల కేంద్రమైన మాడుగుల హైస్కూల్ కాలనీలో పంచాయతీ కొళాయికి టాప్ లేకపోవడంతో తాగునీరు వృధాగా పోతుంది. ఈ విషయమై స్థానికులు పంచాయితీ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తీవ్ర వేసవితో పలు ప్రాంతాలలో తాగునీరు అందక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఉన్న పంచాయతీ కులాయిలను సక్రమంగా నిర్వాహణ చేయకపోవడం వలన తాగునీటి సమస్య మరింత ఎక్కువవుతుందని తెలుస్తోంది గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ పంచాయితీ ఈవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు మరమ్మతులు చేపట్టకపోవడంపై కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

రైతుకు రూ. 10 వేల ఆర్థిక సాయం చేసిన 'పైలా'

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి గ్రామ శివారు శంభువానిపాలెం కొల్లి వారి కల్లాలు వద్ద బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం రాత్రి సమయంలో జరటం వలన కొల్లి సన్యాసినాయుడు పశువుల పాక గడ్డివాము దగ్ధం అయ్యాయి,అలాగే రెండు ఆవులు ప్రమాదానికి గురి కావడంతో పాడి రైతుకు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన చెందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ప్రమాద స్థలానికి వెళ్ళి కొల్లి సన్యాసినాయుడుకు పదివేలు రూపాయలు తన వంతు ఆర్థిక సాయంగా అందచేసారు. అలాగే పాడిరైతు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గొర్లి దేవుళ్ళు,ప్రసాద్,గవిరెడ్డి దేముడు నాయుడు, సి.హెచ్ కొండబాబు, కె.చంద్రరావు, కె.బాలకృష్ణ, టి.చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష : వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ

విశాలాంధ్ర - కొయ్యూరు : వివక్షత తరతమ బేధాలు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని మండల ఉపాధ్యక్షురాలు అంబటి నూకాలమ్మ పేర్కొన్నారు. మండలంలోని సురేంద్ర పాలెం గ్రామంలో వైస్ ఎంపీపీ నూకాలమ్మ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్న ఘనత సీఎం జగన్ దేనని కొనియాడారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ వాలంటీర్ సచివాలయ వ్యవస్థలను రూపొందించి పటిష్టంగా అమలుపరుస్తున్నారని తెలిపారు. గ్రామ వాలంటీర్ సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గడపగడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటిస్తూ ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నే ఎన్నుకోవాలని కోరారు.

75 కేజీలు గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరిలో ఎస్ ఐ రాము ఆధ్వర్యంలో 75 కేజీలు గంజాయి పట్టివేత గంజాయి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులును అదుపులోకి తీసుకున్నట్లు అనంతగిరి ఎస్సై రాము తెలిపారు ఆయన అందించిన వివరాల ప్రకారం ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒక కారును తనిఖీ చేయగా అందులో 75 కిలోలు గంజాయితోపాటు ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు.

ఆధునిక వ్యవసాయంపై సదస్సు

విశాలాంధ్ర - అనకాపల్లి : శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆగ్రో ఎంటర్ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో కుబోట ట్రాక్టర్స్ పనితీరుపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కోస్తాంధ్ర సీనియర్ టెరిటరీ మేనేజర్ మనోజ్ ఏపీ తెలంగాణ పిఎంజి డిపార్ట్మెంట్ వేణుగోపాల్ ఏపీ సేల్స్ అండ్ మార్కెటింగ్ టి. శ్రీనివాసరావు అనకాపల్లి కుబోట డీలర్ బి .వీర ప్రతాప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కుబోట ట్రాక్టర్ పనితీరుపై రైతులకు ఏ విధంగా తెలియజేయాలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఇతర ట్రాక్టర్లకు కుబోటాకు మధ్య ఉన్న పూర్తి స్థాయిలో వ్యత్యాసం తెలిపారు. కుబోట ట్రాక్టర్ ని రైతుల ఉపయోగించడం వల్ల రైతులకు కుబోట ట్రాక్టర్ వాడడం వల్ల ఏ విధంగా తేలికపాటి వ్యవసాయాలను తక్కువ ఖర్చుతో తక్కువ మంది కూలీలు ముఖ్యంగా కూలీలు కొరత ఎక్కువగా ఉంది కనుక తక్కువ మంది కూలీలతో మెరుగైన వ్యవసాయం చేసే విధానంపై పూర్తిగా తెలపడం జరిగింది.

మంచినీటి పథకం నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - వి.మాడుగుల : జలజీవన్ మిషన్ కార్య క్రమంలో భాగంగా మాడుగుల మండలంలోని కస్పా జగన్నాధ పురం మేజర్ పంచాయతీలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో శుక్రవారం గ్రామస్తులకు ఇంటింటికి మంచి నీటి కొళాయిలు ఏర్పాటు చేయడంలో భాగంగా ఈ పథకానికి 3.30కోట్లు రూపాయిలు నిధులతో వైసీపీ నాయకులు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అయా నిధులలో భాగంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 40 వేలు లీటర్లు సామర్థ్యం గల మంచి నీటి ట్యాంక్ నిర్మాణం వల్ల గ్రామస్తులకు పుష్కలంగా మంచి నీటి కొరత తీర నుంది గ్రామస్తులకి ఇంత పెద్ద పథకానికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, గ్రామస్తులు, వైసిపి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నా మన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో పంచాయితీ పాలక వర్గం, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్ప్లాష్ 2022 విజేతలను ప్రకటించిన యాక్సిస్ బ్యాంక్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, కళలు, చేతిపనులు మరియు సాహిత్యంపై దేశవ్యాప్త పోటీ అయిన స్ప్లాష్ యొక్క 10వ ఎడిషన్ విజేతలను ఈరోజు ప్రకటించింది. 7-14 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం పోటీ జరిగింది. ఈ పోటీ కోసం బ్యాంక్ దాదాపు ఐదు లక్షల రిజిస్ట్రేషన్‌లను పొందింది, వాటిలో నాలుగు లక్షలు ఆర్ట్‌కి, మిగిలినవి క్రాఫ్ట్ మరియు లిటరేచర్ కేటగిరీలకు సంబంధించినవి. ఈ ఎంట్రీలు బహుళ దశల్లో పరీక్షించిన తరువాత తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన 12 మంది పోటీదారులను ఫైనల్ కోసంముంబైకి తీసుకుని వెళ్లారు . ఈ పోటీదారులు యాక్సిస్ బ్యాంక్ యొక్క యూట్యూబ్‌ఛానెల్‌లో ఆర్ట్, క్రాఫ్ట్ మరియు లిటరేచర్ యొక్క మూడు ఉత్తేజకరమైన ఎపిసోడ్‌లలో కూడా కనిపించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం కు చెందిన భావజ్ఞ చలపరెడ్డి 7-10 సంవత్సరాల విభాగం లో ఆర్ట్ కేటగిరీ లో విజేత గా నిలిచారు.

నాణ్యత లోపంతో తారురోడ్డు నిర్మాణం

వారం కాకముందే శిథిలావస్థకు చేరుతున్న వైనం

విశాలాంధ్ర - చింతపల్లి : మన్యంలో చేపడుతున్న తారు రోడ్డు నిర్మాణాల పనులను గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా తూతూ మంత్రంగా చేసుకు పోవడంతో పనులు పూర్తి చేసిన కొద్ది రోజులకే ఆ రహదారులు శిథిలావస్థకు చేరుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఇటీవల మండలంలోని కొత్తపాలెం పంచాయితీ, జున్నుల గ్రామం నుండి తాజంగి పంచాయితీ కేంద్రం వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర చేపట్టిన తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన కొద్ది రోజులకే శిథిలమైంది. ఒక వైపు తారు రోడ్డు నిర్మాణం చేపడుతుంటే, మరోపక్క వేసిన తారు పెచ్చులు, పెచ్చులుగా ఊడి పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకసారి చేపట్టిన తారు రోడ్డు నాణ్యత ఐదు రోజులా? లేక ఐదేళ్లా? తెలియడం లేదని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు చూడవలసిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నిరుగారుతోందని వారంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరవాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మాడుగులలో 14న శ్రీ విజయాంజనేయ స్వామి జయంతి

విశాలాంధ్ర - వి.మాడుగుల : మండల కేంద్రమైన మాడుగులలో గాంధీ పార్క్ వద్ద కొలువై ఉన్న శ్రీ విజయాంజనేయ స్వామి వారి జయంతి మహోత్సవాన్ని ఈ నెల ఆదివారం 14వ తారీఖున నిర్వహించినట్లు విజయాంజనేయ భక్త బృందం తెలిపింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, సింధూర అర్చన, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు.

ప్రతి ఇంటి వద్ద దోమల మందు పిచికారి చేయించుకోవాలి

విశాలాంధ్ర - సీలేరు : మలేరియా నియంత్రణకు ప్రతి కుటుంబం గృహానికి దోమల మందు పిచికారి చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు తెలిపారు. శుక్రవారం సాధుపాకలలో జరుగుతున్న దోమల మందు పిచికారిని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గిరిజన గ్రామాల్లో బుధవారం నుంచి దోమల మందు పిచికారి జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబం గృహం లోపల బయట దోమల మందును పిచికారి చేయించుకోవాలన్నారు. కొంతమంది గిరిజనులు రంగు, వాసన ఉంటుందని గృహం లోపల దోమల మందు పిచికారి చేయించుకునేందుకు నిరాకరిస్తున్నారన్నారు. ప్రస్తుతం పిచికారి చేస్తున్న ఏసీఎం 5 శాతం మందు వాసన, రంగు ఉండదన్నారు. కేవలం దోమల పైనే ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. ప్రతి గృహానికి దోమల మందు పిచికారి చేయించుకోవడంతో పాటు, పడుకునే ముందు విధిగా దోమతెరలను ఉపయోగించుకోవాలన్నారు. దోమ కాటుకి దూరంగా ఉంటే మలేరియా వ్యాధి నివారించుకోవచ్చు అన్నారు. గ్రామాల్లో గిరిజనులు జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలన్నారు.

అందరికీ అందుబాటులో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా అచ్యుతాపురం పిసీపీఐఆర్ లో వివిఎంఆర్డిఏ ప్లాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిఎంఆర్‌డిఏ రూపొందించిన ప్లాట్ల అమ్మకాల వెబ్ సైట్, బ్రోచర్ పోస్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం అనకాపల్లికి 16 కి.మీ విశాఖకు 36 కి.మీ. దూరంలో మాత్రమే ఉంటుందన్నారు. మధ్య ఆదాయ తరగతుల వారికి అందుబాటులో ఉండే విధంగా చోడపల్లి, భోగాపురం గ్రామాలలో రూ 16.5 రూ 22 రూ 26.40 లక్షల ఖరీదులో 3రకాల 183 ఎంఐజి ప్లాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రజలు ఉద్యోగ వ్యాపార రంగాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికెపిసి పిఐఆర్ చైర్ పర్సన్ చుక్కాకుల లక్ష్మీ వెంకటరావు, వివిఎంఆర్డిఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, నోడల్ అధికారి శిల్ప, డిప్యూటీ డైరెక్టర్ బి.శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.